బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్

భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ చౌరస్తాలో మంత్రి కేటీఆర్ రోడ్ షోకు భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు, అభిమానులు

భీమదేవరపల్లి, నవంబరు 22: మంత్రి కేటీఆర్ ముల్కనూర్‌లో నిర్వహించిన రోడ్‌షో సూపర్ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. రోడ్‌షోకు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, సైదాపూర్ మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వచ్ఛంతంగా తరలివచ్చారు. కార్యక్రమం ఆద్యంతం కార్యకర్తలు ఉత్సాహంగా 'బీఆర్ఎస్ జిందాబాద్, కారు గుర్తుకే మన ఓటు' అంటూ నినాదించారు. మహిళలు ఉత్సాహంగా డప్పు కొడుతూ ఉత్తేజం నింపారు. ముల్కనూర్ నుంచి మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలు, కోలాటాలతో తరలివచ్చారు. ఒగ్గు కళాకారులు నృత్యాలతో ఆకట్టుకున్నారు. కార్యకర్తలు కేటీఆర్‌పై పూలవర్షం కురిపించారు. రోడ్ షోలో హనుమకొండ జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్, ఎంపీపీలు జక్కుల అనితరమేశ్, సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, మేకల స్వప్న, జడ్పీటీసీలు వంగ రవి, ఎమ్మెల్యే తనయుడు వొడితెల ఇంద్రనీల్, సర్పంచ్ మాడ్గుల కొమురయ్య, ఎంపీటీసీలు బొల్లంపల్లి రమేశ్, అప్పని పద్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మారుపాటి మహేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, శ్రీపతి రవీందర్‌గౌడ్, నాయకులు నవాబ్‌పాషా, మ్యాక లాజరస్, ఏనుగు సత్యవతి, దార్న శ్రీనివాస్, అప్పని నటరాజ్ వర్మ, శనిగరం సదానందం, ఎల్తూరి స్వామి, మునిగడప శేషగిరి, గొల్లెన బాలమణి, కండె సుధాకర్, భీమదేవరపల్లి, సైదాపూర్, ఎల్కతుర్తి మండలాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేయాలని ఇంటింటా ప్రచారం

ఇందుర్తిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ, మాజీ ఎమ్మెల్సీ నారదాసు సతీమణి వర్ష, మహిళలు

సైదాపూర్: అమ్మనగుర్తిలో పోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిగురుమామిడి, నవంబర్ 22: హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్‌కు మద్దతుగా మండలంలోని పలు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు సతీమణి వర్ష, ఎంపీపీ కొత్త వినీత, మాజీ ఎంపీపీలు అందె సుజాత, ఆకవరం భవానితోపాటు మహిళా నాయకులు బుధవారం ప్రచారం చేశారు. చిగురుమామిడి, ముల్కనూర్, బొమ్మనపల్లి, ఇందుర్తి, ముదిమాణిక్యం తదితర గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వం చేసిన అభివృద్ధి, తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి సతీశ్‌కుమార్‌ను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వీరి వెంట బీఆర్ఎస్ మహిళా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అరుణ, ఉపసర్పంచ్ ముక్కెర పద్మ, వార్డు సభ్యురాలు అప్పాల యశోద, నాయకులు అందె పరశురాములు, అందె పోచయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా, సుందరగిరిలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ రామోజు రజిత, గ్రామ శాఖ అధ్యక్షురాలు కక్కెర్ల లక్ష్మి ఆధ్వర్యంలో మహిళలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

అమ్మనగుర్తిలో..

సైదాపూర్, నవంబర్22: మండలంలోని అమ్మనగుర్తి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి వొడిత సతీశ్‌కుమార్‌కు మద్దతుగా నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. అలాగే స్థానిక పోచమ్మ ఆలయంలో సతీశ్‌కుమార్ గెలువాలని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీ విభాగం మండలాధ్యక్షుడు ఎల్కపల్లి రవీందర్, మాజీ సర్పంచ్ సర్జన ఎల్లయ్య, గ్రామాధ్యక్షుడు గోనెల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

ములుకనూర్ నుంచి తరలివెళ్తున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ తిరుపతిరెడ్డి

కేటీఆర్ రోడ్‌షోకు తరలిన నాయకులు

సైదాపూర్, నవంబర్ 22: ములుకనూర్‌లో కేటీఆర్ రోడ్‌షోకు మండలం నుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఆయా గ్రామాల నుంచి సతీశ్‌కుమార్‌కు మద్దతుగా వాహనాల్లో బయలు దేరారు. తరలివెళ్లిన వారిలో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కమలాదేవి మృతి తీరని లోటు: ఎమ్మెల్యే సతీశ్ కుమార్

ఇందుర్తిలో మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

చిగురుమామిడి, నవంబర్ 22: తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన చిట్టంపల్లి కమలాదేవి మృతి రాష్ట్రానికి తీరని లోటని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ అన్నారు. మండలంలోని ఇందుర్తి గ్రామంలో బుధవారం కమలాదేవి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమెతో తమ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో తెరవెనుక విశేష కృషిచేసిన గొప్ప మహిళ కమలాదేవి అని కొనియాడారు. ఆమె స్ఫూర్తి నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమన్నారు. అనంతరం ఆమె కుమారులు రిటైర్డ్ డీఎస్పీ వెంకటేశ్వరరావు, రాజారాం చందర్‌రావు గోపాలరావుతో పాటు ఏడుగురు అక్కాచెల్లెళ్లకు పరామర్శించారు. ఇక్కడ వెంట ఎంపీపీ కొత్త వినీత, ఉపసర్పంచ్ తోట సతీశ్, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్కే సిరాజ్, మాజీ ఎంపీపీ అందె సుజాత, బీఆర్ఎస్ నాయకులు కంది రాజశేఖర్ రెడ్డి, చెల్పూరి విష్ణుమాచారి, అందె పోచయ్య, అందె పరశురాములు, సుదగొని శ్రీనివాస్, ఆకుల మొగిలి, కొమ్మెర భూపతిరెడ్డి, కరివేద మహేందర్ రెడ్డి తదితరులున్నారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ

మాట్లాడుతున్న సీపీ మహంతి

సైదాపూర్, నవంబర్ 22: మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి బుధవారం తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నేరస్తులు, రౌడీషీటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియకు ఎవరైనా విఘాతం కల్పించే ప్రయత్నం చేసినా చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి, రూరల్ సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు.

'పనిచేసే ప్రభుత్వానికి మద్దతివ్వాలి'

పెర్కపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న సింగిల్‌విండో చైర్మన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్

సైదాపూర్, నవంబర్22: మండలంలోని వెంకటేశ్వర్లపల్లి, ఘనపూర్, రాయికల్, రాయికల్‌తండా, నల్లానితండా, ఆకునూర్, పెర్కపల్లి, సర్వాయిపేట తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్ మాట్లాడుతూ, ప్రజాసంక్షేమ పాలన బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. పనిచేసే ప్రభుత్వానికి మద్దతివ్వాలని ఓటర్లను కోరారు. కారుగుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచులు బత్తుల కొమురయ్య, ఏనుగుల ఐలయ్య, బర్మావత్ అక్షయాశ్రీనివాస్‌నాయక్, ఎంపీటీసీ బద్దిపడిగ అనితారవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాయిశెట్టి చంద్రయ్య, నాయకులు బర్మావత్ శంకర్‌నాయక్, గొల్లపల్లి శ్రీనివాస్ , తోడేట అశోక్ తదితరులు ఉన్నారు.